# బయాణం

— పల్లేటి బాలాజీ

(గత సంచిక తరువాయి)

ఒకప్పుడు చదివిన ఊరు, అడుగడుగూ నడిచి తిరిగిన ఊరు, అప్పటికీ ఇప్పటికీ ఎంతగానో మారిపోయిన ఊరుని విచిత్రంగా చూడసాగాడు.

ఇద్దరూ కలిసి బజారంతా తిరిగాక ఓ హోటల్లో కాఫీ త్రాగి బయటికొస్తుంటే–

"సార్...! రిక్షాగావాల్నా?" ఒళ్ళంతా చెమటతో తడిసిన ఓ ముసలి వ్యక్తి నగరుస్తూ అడిగాడు.

"వద్దు." చెప్పాడు రామచంద్రయ్య.

"ఈ వయసులో ఈ ముసలాడు రిక్షా తొక్కగలడా..?" అనుకొని అతడివైపు చూసిన గోపీకృష్ణకు అతడి తండ్రి గుర్తొచ్చాడు. చనిపోయే చివరి రోజులవరకు శ్రమశక్తిని నమ్ముకున్న వ్యక్తి అతడు.

రిక్షాను లాక్కెళ్ళసాగాడా ముసలాడు. అతడి కళ్ళలో బాధుగ దొరకలేదన్న నిరాశ కోసం వెతికాడు గోపీకృష్ణ. ఏమాత్రం నిరాశ కన్పించలేదు. ఈలోగా అతడు ఇంకెవరి దగ్గరికో వెళ్ళి "రిక్షాగావాల్నా?" అంటుంటే అతడిలో ఆశే కన్పించింది.

వెళ్తున్న రిక్షా ముసలాడ్ని పరికించి చూసి ఏదో గుర్తొచ్చినవాడిలా...

"రాముడూ! ఆ రిక్షావాడ్ని నువ్వు గుర్తుపట్టలేదా? మనం ఈ ఊర్లో పియుసి చదివే రోజుల్లో రిక్షా తొక్కేవాడు. ఆ రిక్షాలో రెండుమూడుసార్లు టూరింగ్ టాకీస్‌కి సినిమాకి కూడా వెళ్ళివున్నాం" అన్నాడు గోపీకృష్ణ.

రామచంద్రయ్య సమాధానం చెప్పలేదు.

"ఇంకా గుర్తు రాలేదా?"

"గుర్తొచ్చినా అదేం పెద్ద విశేషం కాదుకదా?"

"పెద్ద విశేషం కాదా... ఏంట్రా నువ్వు మాట్లాడేది? దాదాపు మూడు దశాబ్దాల క్రితం రిక్షా తొక్కి జీవనం సాగిస్తున్న వ్యక్తి జీవన పోరాటానికి నేటికీ రిక్షా తొక్కుతున్నాడంటే పెద్ద విశేషం కాదా?!" గట్టిగా అడిగాడు గోపీకృష్ణ.

"కాదు" నెమ్మదిగా చెప్పాడు రామచంద్రయ్య

"కాదా...? అయినా వాదనలు తర్వాతలే.." అని గబగబా రిక్షా అతనిదగ్గరకెళ్ళి "నేను నీకు గుర్తున్నానా పెద్దాయనా?" అనడిగాడు. ఆ పలకరింపు అప్రయత్నంగా తన చిన్ననాటి భాషలో యాసతో వచ్చేసింది.

గోపీకృష్ణను పరికించి చూసి... గుర్తు రాలేదన్నట్టు తల అడ్డంగా ఊపాడు.

"నేను ఇక్కడ చదివే రోజుల్లో నీ రిక్షా రెండుమూడు సార్లు ఎక్కివున్నాను. అయినా నువ్వు ఈ వయసులో ఇంకా రిక్షా ఎందుకు తొక్కుతున్నావు?"

"యాదో... ఈ రిక్షా బండి తొక్కేనా ఇద్దరు కొడుకుల్ని చిన్న సదువులు సదివించగలిగాను. ఆ సదువుతో వాళ్ళేదో చిన్న ఉద్దేగాలు గూడా జేసుకుంటుండారు." రిక్షామీద చెయ్యివేసి గర్వంగా చెప్పాడు. చెప్పేటప్పుడు అతడి కళ్ళలో ఆనందం.

"వాళ్ళు నిన్ను సూడరా?"

"యెందుకు సూడరు బాబో..." అయినా నేనే వాళకి బరువు గాగుడదని ఒంట్లో బలం వున్నంతకాలం నా సంపాదన మీదనే బతకదామనుకున్నాను. నా రెక్కల కష్టం మీద ఆనందంగానే బతుకు తుండాను".

గోపీకృష్ణకు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. అతడ్ని ఆలోచనల్లోకి

"ఒకూరోళ్ళం...ఒకరికొకరం ఇబ్బందులవుడు సద్దుకోకపోతే యెట్ట బయ్యా... మీ నాయిన పొద్దమ్మినాక నేదీసుకుంటాగదా.." అంది నవ్వుతూ.

"...అపటి పోలమ్మ ఇంకా కూరగాయల గంపనెత్తిన పెట్టుకుని అమ్ముతోందా...?" అని ఎంతగానో ఆశ్చర్యపోతూ ఆమెదగ్గరకెళ్ళి...

"పోలమ్మా! నేను గోపీని గుర్తుపట్టినావా?" ఆతృతగా అడిగారు.



"యా...గోపీన్యా...?" కుడిచేతిని కళ్ళపైన పెట్టుకుని చూసి మరీ అడిగింది.

"నేను ఈ వూర్లో చదువుకునేటప్పుడు మెస్‌లో నువ్వు డబ్బులు కట్టినావు చూడు... అదే మమారి యాదారోళ్ళ కిష్టయ్య కొడుకుని"

"నువ్వా నాయినో... యాడో అమిరికాంట అదేదో పేద్ద ఉద్దేగం జేస్తుండావని వూర్లో జెప్పకుంటున్నారు... పిలకాయిలా...? బాగుం డావా..?" ఎంతో ఆప్యాయంగా అడిగింది.

"ఆ...ఆ... నేను బాగున్నాగానీ నువ్వేందింకా గంపనెత్తిబెట్టుకొని నెట్టి రిక్షావాడు వెళ్ళిపోయాడు.

"వంకాయలు... బీరకాయలు... చిక్కుడుగాయలు..." గోపీకృష్ణ పక్కనుంచి అరవలేక అరుస్తూ నడచి వెడుతున్న ముసలమ్మను చూసి విభ్రాంతపోయాడు.

"...రేపు డబ్బులు కట్టకపోతే మెస్‌కి భోజనానికి రావద్దు" ఎంతో గట్టిగా గోపీకృష్ణను హెచ్చరించాడు మెస్ యజమాని.

అది విన్న కూరగాయల' పోలమ్మ – "ఏం అబయో... మీ నాయిన

డబ్బులు బంపిచ్చలేదా?" గోపీకృష్ణను అడిగింది.

"ఇంటికాడ వొద్దు అమ్మినట్టు లేదు" బాధపడుతూ చెప్పాడు.

"పర్వాలేదులే!" అని అతణ్ని సముదాయించి

"ఇదిగో.. బట్టజూడు మెప్పాయినో... వాకు నువ్వు కూరగాయిలకి య్యాల్సిన డబ్బులకి ఈ యబ్బయ్య బాకీ చెల్లేస్కో... రేపుట్నించి నేన్నికేసే కూరగాయలిక్యాడా డబ్బులీబళ్ళేఫ... ఈ యబ్బయ్యికి కూడు బెడ్తుండు చాలు" అని గట్టిగా చెప్పింది పోలమ్మ.

"నీకెందుకు పోలమ్మా కష్టం" అన్నాడు గోపీకృష్ణ.

కూరగాయలమ్మడం?"

"ఈ గంపనొదిలేస్తే యట్టజెప్పు...? వున్నె ముగ్గురి మొగబిడ్డల్ని సాకి సంతరించి పెద్దోల్ని చేసింథి... ఇద్దరాడ బిడ్డలికి పెళ్ళి పెటాకులుజేసి పంపిచ్చిందీ ఈ గంపే గదబయ్యా... దీన్ని ఇప్పుడొదిలేస్తే యట్టాజెప్పా..?" చెబుతున్న ఆమె కళ్ళలో బ్రతుకు గర్వం స్పష్టంగా కనిపిస్తోంది.

"ఏం నీ కొడుకులు నిన్ను సరిగ్గా జూడరా?"

"యెందుకు జూడరు? కాకపోతే ఒంట్లో సత్తవ వున్నన్నాళ్ళూ ఏదో యిట్ట గంపనెత్తిన బెట్టుకోని దిరిగితే నా బెత్తెడు పొట్ట గడిసి పోద్ది...దానికెందుకబయా ఇంకొకర్నెత్తినబడి దండగ తిండి తినడం... నన్తానబయ్యో ఆలిస్యం అయితే వాడికిళ్ళేలు గూడా కాయగూర్లు గొనరు" అని వెళ్ళిపోయింది పోలమ్మ.


మనసంతా అదోలా తయారైన గోపీకృష్ణ మౌనంగా నిలబడిపోయాడు.

రామచంద్రయ్య స్నేహితుడి భుజం మీద చెయ్యి వేశాడు.

"రాముడూ కాలంతో పాటు ఎన్నో మార్పులొచ్చాయి. గుడిశెలున్న చోట్ల మిద్దెలు, మిద్దెలున్నచోట్ల ఆకాశ హార్మ్యాలు...ఒకప్పుడు బజారుకి నాలుగు పక్కల నాలుగు వీథుల్లో మాత్రమే ఇళ్ళున్న ఈ వూరు ఇప్పుడెంతగానో విస్తరించుకుపోయింది. బజారునిండా కిటకిటలాడు తున్న అంగళ్ళు, కళకళలాడుతున్న వ్యాపారస్థులు! కానీ ఆ రిక్షావాడి జీవితంలో, కూరగాయలమ్మే పోలమ్మ జీవితంలో మాత్రం ఏ మార్పూ రాలేదంటే చాలా ఆశ్చర్యంగా వుందిరా..." ఎంతో బాధతో చెప్పాడు.

"రెక్కాడితేగాని డొక్కాడని వాళ్ళ జీవితాల్లో ఏం మార్పొస్తుంది చెప్పు? అయినా నీకు వాళ్ళ జీవితాల్లో ఆనందానికి ఏమన్నా లోటు కనిపించినట్లు అనిపించిందా?"

ఏం సమాధానం చెప్పలేక మౌనంగా నడవసాగాడు గోపీకృష్ణ.




నడుస్తున్న అతణ్ని ఎవరో పట్టిలాగినట్టు ఆపింది ఎదురుగావున్న పెద్ద కటౌట్!

"రాముడూ ఈ కటౌట్?"

"మంత్రిగారిది. ఆయనగారు రేపు తన స్వంత నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా ఇక్కడి ఛోటా నాయకులు పోటీపడి పెట్టిన భారీ కటౌట్ ఇది"

"నేనడిగింది ఈ కటౌట్‌లోని వ్యక్తిని"

"చెప్పాను కదరా మన మంత్రిగారని"

"తది కాదురా రాముడూ... వీడు...వీడు... మనం చదువుకునే రోజుల్లో ఈ వూర్లో పెద్ద రౌడీగా పేరుమోసి గంగడు కదూ?"

రామచంద్రయ్య ఏం సమాధానం చెప్పలేదు.

"వాడ్నోసారి పోలీసులు బట్టలిప్పదీసి వీథులవెంట తన్నుకుంటూ పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళడం నాకిప్పటికీ కళ్ళెదుట కనిపిస్తూనే వుందిరా.."

"అది నిజమే నాకూ తెలుసు. కావాలంటే రేపొద్దున ఇక్కడికొచ్చిచూడు. పెద్ద, పెద్ద ఐ.పి.ఎస్. పోలీసు ఆఫీసర్లు, ఐ.ఎ.ఎస్.లు తదితరులంతా అక్షరం ముక్క కూడా రాని ఈ రౌడీ షీటర్‌గాడికి సగౌరవంగా సలాములు కొడుతూ ఇదే ఊర్లో ఊరేగిస్తారు"

"ఒరేయ్...ఏంట్రా ఇది...? రాముడూ! నువ్వు చెపుతున్నది నేను చూస్తున్నది...నిజమే...నట్రా...? ఎందుకిలా..." ఆవేదనతో మాట్లాడలేకపోయాడు.

"గోపీ అర్ధమౌరైనా మారు అరైనా క్రమం తప్పకుండా కదుల్తుండేది కాలమొక్కటేరా... కాలం మారుతుంది. కాలంతోపాటు సమాజమూ మారుతుంది. కానీ నాటి సమాజంలోగానీ నేటి సమాజంలోగానీ సామాన్య మానవునిలో మాత్రం ఏమాత్రం మార్పు కనిపించదు. ఎందుకని...? సామాన్య మానవునికి సమస్యలెప్పుడూ నీడలా వెంటాడుతూనే వుంటాయి... సామాన్య మానవుడికి పాడెకట్టేవరకు సమస్యలుంటాయి. అలాంటి సామాన్య మానవుడిలో మార్పు చూడాలంటే..."

ఎన్నో విషయాల్ని స్నేహితుడితో ఎంతో ఆత్మీయంగా చెప్పుకొని ఓదార్పు పొందాలనుకొని అమెరికా నుంచి వచ్చిన అతడు.. ఇక వినలేనట్టు–

"వద్దురా వద్దు.. ఇంకేమీ చెప్పొద్దు. కొద్ది గంటల్లోనే ఈ దేశ స్వరూప మేమిటో బాగా అర్థమయింది. అందమైన మిద్దెలు, కళకళలాడుతున్న అంగళ్ళు, సినిమా హాళ్ళు చూసి దేశం ఎంతో అభివృద్ధి చెందిందనుకున్నాను. రిక్షాలాగే ముసలాడ్ని, కూరగాయలమ్మే పోలమ్మను చూసి ఇంకా ఈ దేశ పరిస్థితి ఇంత ఘోరంగా ఎందుకుందా అని చింతించాను. కానీ ఇప్పుడు ఓ వీథి రౌడీ రౌడీ షీటర్‌గాడు మంత్రిగా ఎదగడం చూస్తుంటే మాత్రం ఈ దేశం మీదే అసహ్యం వేస్తోందిరా...ఇలాంటి దేశంలో నేను ప్రశాంతంగా కాలం ఎలా గడపగలనురా? అందుకనే నేను వెంటనే అమెరికాకు తిరిగి వెళ్ళిపోదామనుకుంటున్నాను" ఎంతో ఆవేశంతో చెప్పాడు.

"గోపీ!" ఆవేశపడకు. నువ్వీ దేశంలో వుండలేవు. వెళ్ళిపోదువుగానీ... ఎలాగూ ఇంతదూరం వచ్చావు కాబట్టి ఈ ఒక్కరోజు నాతోపాటు పల్లెలో గడిపి వెళ్ళిపో... నా కోరిక కాదనకు..." బ్రతిమాలుతున్నట్లు అడిగాడు.

"అలాగే పద వెళ్దాం" అన్నాడు గోపీకృష్ణ కొంచెం సర్దుకొని.

ఇద్దరూ కలిసి పల్లెటూరి కెళ్ళారు.

ఎటు చూసినా ఏపుగా పెరిగిన పచ్చని చెట్లు, చెత్తా చెదారాలు లేని పరిశుభ్రమైన వీథులు, పల్లెటూరైనా ఎంతో అందంగా సుందరంగా వుంది.

"నమస్కారమయ్యా!"

"నమస్కారం. ఏం కృష్ణమూర్తిగారూ...పైరుకి వేపమందు చల్లారా?"

"చల్లానండీ!"

"అయితే వెంటనే నీళ్ళు కట్టొద్దు. ఓ రోజు ఆగి కట్టొచ్చు. సాయంత్రం నేను కాయిల్లోకొచ్చి పైరు చూస్తా!"

"మంచిదయ్యా..వస్తా!"

"...ఆ...ఏం మాస్టారూ బాగున్నారా..?" ఎదురుపడ్డ ఆవూరి బడిపంతుల్ని అడిగాడు రామచంద్రయ్య.

"ఏదో మన పక్కూరి గంగులయ్యగారు మంత్రిగా వుండబట్టే ఆయన గారు నన్ను స్వంతవూరికే బదిలీ చేయించబట్టి సంతోషంగా వున్నాను" అన్నారా బడిపంతులు సంతోషంగా.

ఈ కొత్త వ్యక్తి ఎవరన్నట్లు గోపీకృష్ణవైపు చూశాడు బడిపంతులు.

"మాస్టారూ ఇతను నా ప్రాణ స్నేహితుడు. పేరు గోపీకృష్ణ...గోపీ! ఇతను ఈవూరి స్కూలు టీచరు" అంటూ ఇద్దరికీ పరిచయం చేశాడు రామచంద్రయ్య.

"ఒక రౌడీ షీటర్ దయవల్ల ఓ స్కూలు టీచరు సంతోషంగా వుండడమా... ఏమిటీ విపరీత ధోరణి?" అని ఆలోచించసాగాడు గోపీకృష్ణ.

"నమస్కారమయ్యా!"

"నమస్కారం...యేం గురవయ్యా.. మీ కూతురి జ్వరం ఎలావుంది?"


"తమరి దయవల్ల దాని జ్వరం తగ్గిపోయిందనయ్యా...!"

దార్లో ఎదురుపడ్డ గ్రామస్థులు ఎంతో గౌరవంగా రామచంద్రయ్యకు నమస్కారం చెయ్యడం, ఆయన ప్రతి నమస్కారం చేసి వారి బాగో గుల్ని విచారించడం, సలహాలివ్వడం, ఇదంతా చూస్తున్న గోపీకృష్ణకు ఆశ్చర్యం కలిగించింది.

"రాముడూ! ఈ పల్లెకూ నీకూ వున్న సంబంధం ఏమిటి? డాక్టరేట్ చేసిన నువ్వు ఏ ఉద్యోగం చెయ్యకుండా ఎందుకీ పల్లెలో వుంటున్నావ్?" అనుమానంగా అడిగాడు గోపీకృష్ణ.

"గోపీ! ఈ పల్లెకూ నాకూ ఏం సంబంధం అంటే ఎలా చెప్పగలను? కానీ నేను డాక్టరేట్ చేసి వచ్చాక చాలా పల్లెటూళ్ళు స్వయంగా తిరిగిచూశాను. ఈ పల్లె వాతావరణం చాలా దీనాతిదీనంగా కన్పించింది. ఎక్కడ చూసినా దరిద్రదేవత చిందులే...! స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏళ్ళయినా ప్రభుత్వ ప్రగతి పథకాలు ఏ ఒక్కటీ ఈ పల్లెకు చేరనేలేదు. వున్నది ఐదు వందల మంది జనాభానే అయినా ఐదు గ్రూపులు. ఎప్పుడూ ఎడతెగని కొట్లాటలు, పోలీసు స్టేషన్లు, కోర్టులచుట్టూ తిరగడం... ఇలా చాలామంది వ్యవసాయం చేయడమే మానుకొని అప్పుల ఊబిలో కూరుకుపోయారు. పొలం పుట్రా లేని కూలీలు, కుల వృత్తులవాళ్ళూ వూర్లో పనుల్లేక వూరొదిలి దగ్గరలోని చిన్నచిన్న పట్టణాలకెళ్ళి రిక్షా కార్మికులుగా, హోటళ్ళలో క్లీనర్లుగా, లారీలకు లోడింగ్ కూలీలుగా పనిచేస్తూ బ్రతకసాగారు. ఈ పల్లెటూరి దీనావస్థ చూశాక "ఏదో కాలేజీ ప్రొఫెసర్ అన్పించుకుంటూ పదిమందికి పాఠాలు చెప్పడం కంటే ఈ పల్లె ప్రజల జీవితమంటే ఏమిటో తెలియజెప్పి ఈ పల్లెటూరిని మార్చాలి" అన్న పట్టుదల నాలో

రాత్రంతా
మంచుజడిలో స్నానించిన మొగ్గలు
నెమ్మదిగా కనులరేకలు విప్పుతున్నవేళ
శిశిర వృక్షానికి
పూచిన తెల్లటి పువ్వుల్లా
కొంగల గుంపులు చెట్ల మీంచి
ఆకాశపు దారుల్లోకి పయనమైన వేళ
పగలంతా తిరిగి తిరిగి
అలసి పశ్చిమాద్రిన విశ్రమించిన సూర్యుడు
కొండల కంబలిని తొలగించుకొని
దినచర్యకు ఉద్యుక్తుడౌతున్న వేళ



# వెంటాడే పరిమళం



ఆ వేళ!
నీ తలపు నన్ను పన్నజాజి పరిమళంలా వెంటాడుతుంది.
వ్యాహాళి అంతటా
ఆ పరిమళం
కాలిబాటలోని గడ్డి పువ్వుల్లా
నన్ను మునుముందుకు లాక్కు పోతుంది
వ్యాహాళి అంతమైన చోట
గడ్డి పరక అంచు మీద
ముగ్ధ మనోహరంగా నిలుచున్న
మంచు బిందువులో నిన్ను చూస్తాను
నాలో నేనే పరవశిస్తాను!
నీ రాకకై ఈ జీవితమంతా
ఎదురుచూస్తాను!!

యం.జగన్నాథరావు,

## కొత్త వేషం

ఒకవక్క రవీనా, మరోవక్క డింపుల్ తోనూ సతమతమవుతున్న సన్నీడియోల్ తన తమ్ముడు బాబీ డియోల్‌తో కలిసి నటిస్తూ 'లండన్' సినిమాను నిర్మించడం మొదలెట్టాడు. సినిమా మధ్యలో గందరగోళమై ఆపేశారు. విసుగొచ్చిన సన్నీ డియోల్ తనే ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నాడు.



పెరిగింది. అదే ఈ వూరికీ నాకూ వున్న సంబంధం. నేను చదువుకునే రోజుల్నుంచి కూడా "గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయం" అన్న మహాత్మాగాంధీగారి మాటల్ని పదేపదే చెప్పేవాడ్ని కదా... అందుకనే గాంధీజీ కలలుగన్న గ్రామ రాజ్యం రామరాజ్యం సాధించడానికి" ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూడకండి. కథల్లో సినిమాల్లో తప్ప నిజ జీవితంలో అల్లావుద్దీన్ అద్భుత దీపాల్లాంటివి చూడలేం. ఈ పల్లె యువకులే భుజం భుజం కలిపి ఊరిని బాగుచేయండి. అని యువతరాన్ని ఉత్తేజపరచాను. మొదట్లో యువకులు నాకు సహకరించడానికి వెనుకంజవేసినా క్రమేపీ నాతో సహకరించసాగారు. రెండేళ్ళకంతా ఈ పల్లెటూరి రూపురేఖలే మారిపోయాయి. ఒకప్పుడు కావాలనిచెట్టూ చేమా తెగనరికిన యువకులే మొక్కలు నాటారు. అవి చిగురించి ఎదుగుతుంటే నీరుపోసి ఆనందించారు. మూడేళ్ళకంతా ఈ రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీ అవార్డునందుకొంది పల్లె! ఇప్పుడీ పల్లె చుట్టుపక్కల పల్లెటూర్లన్నింటికీ మార్గదర్శకం!! కష్టపడితే దేన్నయినా సాధించడం ఎంతో సులభం". ఇన్నాళ్ళకు తాను సాధించినదాన్ని గురించి ఆప్యాయంగా చెప్పుకునే మిత్రుడు దొరకడంతో ఉత్సాహంగా చెప్పుకుపోతున్న రామచంద్రయ్య ఆగాడు.

అతనిలో ఒక అనుభూతి తీవ్రస్థాయిని చేరుకొని తిరిగి మామూలు అయింది.

"గోపీ! రిక్షామునలాడ్ని, కూరగాయల పోలమ్మను చూసి ఈ దేశ పరిస్థితి ఇంకా ఎందుకిలా వుందని చింతించావు కదూ? ఇలా వుండడానికి కారణమెవరో తెలుసా...? మనమే!"

"మ..న..మా..?"

"అవును. మనమే!... ఈ దేశ సామాన్య ప్రజల ధనంతో డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లుగా తయారైన తెలివైనవారిని వెస్టరన్ వ్యామోహం, డాలర్ల గలగలలు ఆకర్షిస్తాయి... కనిపెంచిన తల్లితండ్రుల్ని గాలికొదిలి వరకట్నానికి అమ్ముడుబోయి అత్తారింటికి ఇల్లరికం వెళ్ళినవాళ్ళలా తెలివైనవాళ్ళు విదేశాలకెగురుతారు. అమెరికాలాంటి ఎంతో అభివృద్ధి చెందిన దేశంలో వార్షిక బడ్జెట్లు, ప్రణాళికలు తయారుచేయడంలో భారతీయులు బాధ్యతాయుత మెంబర్లుగా వున్నందుకుసగటు భారతీయుడుగా నాలాంటివారు గర్వపడాలా లేక అంతటి తెలివైనవారు మనవాళ్ళైనా మన దేశంలో లేనందుకు చింతించాలా? చెప్పరా? గోపీ...! నీ పాతికేళ్ళ సర్వీసులో ఎంతోమంది విదేశస్థుల్ని ప్రొఫెసర్లుగా, మేధావులుగా తీర్చిదిద్దివుంటావు. కానీ ఒక్కడంటే ఒక్కడినైనా నీ దేశస్థుడ్ని ఓ మేధావిగా కాకపోయినా మనిషిగానైనా మార్చగలిగావా? ఆలోచించు...అలాంటి నీకు ఈ దేశాన్ని అసహ్యించుకునే హక్కుందా...? వుండదు...వుండకూడదు కూడా...! ఒరేయ్...! మానసికంగా ఎంతో క్షీణించిపోయిన దశలో నీకు ప్రశాంతత కోసం భారతదేశమే గుర్తొచ్చింది తప్ప ఇంకేదేశమూ గుర్తు రాలేదు. ఎందుకని? ఇది నీ మాతృదేశంరా! గోపీ... ప్రతి వ్యక్తీ మాతృ పితృ రుణంతోపాటు సమాజ రుణం కూడా తీర్చుకోవాలి. ముఖ్యంగా నీలాంటి తెలివిగల వ్యక్తులు తప్పకుండా సమాజరుణం తీర్చుకోవాలన్న విషయం గుర్తుంచుకోమని అమెరికా వెళ్ళాలనుకొన్నప్పుడు చెప్పాను, ఇపుడూ చెప్తున్నాను" అని గోపీకృష్ణ భుజం తట్టి "ఇదంతా నేనో సాధించానన్న భావనతోనో ఆవేశంతోనో నీకు చెప్పడంలేదురా...నీలాంటి తెలివైనవాళ్ళు కూడా వ్యామోహాలకి లొంగిపోతున్నారన్న ఆవేదనతో చెప్పానంతే... నా దృష్టిలో ఆ రోజు అమెరికా అమ్మాయిని చేసుకుంటానన్నప్పుడు గోపీకి ఇప్పటి గోపీకి తేడాలేదు. అందుకే అవే మాటలు మళ్ళీ చెబుతున్నాను" అన్నారు రామచంద్రయ్య.

గోపీకృష్ణకు కొద్దికొద్దిగా అర్థమవ్వసాగింది.

'పిల్లలా బాబూ?' అన్న పోలమ్మ ప్రశ్న

ఇద్దరు బిడ్డల్ని కూసింత చదివించి ఉద్యోగాల్లో పెట్టాను బాబూ అన్న రిక్షావాడి మాటలు

వాళ్ళ కుటుంబం గురించి చెబుతున్నపుడు వాళ్ళలో తొణికిసలాడిన గర్వం...

"నేను దత్తు తీసుకున్న గ్రామం ఎలా తయారు చేయగలిగానో చూడు" అని చెప్తుంటే రామచంద్రయ్యలోని సంతృప్తి...

సమాజ రుణం తప్పకుండా తీర్చుకోవాల్రా అని అతడు చెప్పిన సూక్తిలో భావం...

ఇవన్నీ ఒక్కొటే బోధపడసాగాయి.

పోలమ్మ, రిక్షావాడు తమ పిల్లలకు ఒక బ్రతుకుచూపించడంతో ఆ రుణం ఎలా తీర్చుకున్నారో అర్థమవ్వసాగింది.

డబ్బు బాగా వున్న తనకు తన పిల్లలకు లేకపోయింది "ఒక సమాజమే" అన్న విషయం స్పష్టంగా అర్థమయింది.

మర్చిపోయి గుర్తురాక ఇబ్బంది పెడుతున్నదేదో స్ఫురణలోకి రాగానే కలిగే గొప్ప రిలీఫ్ ఫీలయ్యాడు గోపీకృష్ణ.

"పోగొట్టుకున్నదేదో తెలుసుకున్న తర్వాత వెతుక్కోవడం, దాన్ని తిరిగి సంపాదించుకోవడంలో కష్టం వుంటుందేమోగానీ, మానసికమైన అలజడి వుండదు. వేస్తున్న ప్రతి అడుగూ ప్రయోజనకరంగా గమ్యంవైపు సాగినట్టుగా అనిపిస్తుంది" అన్న మాటలు ఎక్కడో ఎప్పుడో చదివినట్లుగా అతని భావాన్ని నింపేశాయి.

మిట్టమధ్యాహ్నపు ఎండయొక్క ప్రచండ తాపాన్ని ఆ పల్లెమీదకు విసరాలనుకున్న సూర్యుడి ప్రయత్నాల్ని గుబురుగా విస్తరించుకున్న పచ్చటి చెట్లు ధైర్యంగా ఎదుర్కొంటున్నాయి.